GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 30-05-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# జాన్ పహాడ్ దర్గాలో అడుగడుగున
# అక్రమ వసూళ్లు

- దర్గాలో అనధికార వ్యక్తుల పెత్తనం
- కాసులుంటేనే దర్గా దర్శనం... అడుగడుగునా వసూళ్ల పర్వం
- ఎక్కడ కనిపించని ధరల బోర్డులు దర్గాలో "దళారుల" దందా
- పట్టించుకోని అధికారులు... భక్తుల నిలువు దోపిడీ
- ప్రతీ శుక్ర, ఆది వారాలలో లక్షలాది రూపాయల పక్కదారి
- ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారని స్థానికుల, భక్తుల ఆవేదన

2లో

క్రైమ్ మిర్రర్,హుజూర్ నగర్ (పాలకీడు)

పాలకవీడు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం జాన్ పహాడ్ దర్గాలో అక్రమ వసూళ్లు, నిర్లక్ష్యం పెరిగిపోయాయని గ్రామస్తులు, భక్తులు ఆరోపిస్తున్నారు.దర్గాలో పనిచేస్తున్న సిబ్బంది భక్తులను బెదిరిస్తూ అధిక వసూళ్లకు పాల్పడుతున్నారని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు."పైసలు ఇస్తేనే దర్శనం" అంటూ భక్తులను బలవంతపెడుతున్నారని చెబుతున్నారు. దీనిపై ప్రశ్నించిన గ్రామస్తులను బెదిరింపులకు గురిచేస్తున్నారని అవేదన వ్యక్తం చేస్తున్నారు. దర్గాలో వివిధ సేవల పేరుతో అధికారిక ఉత్తర్వులు లేకుండానే టికెట్లు వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. వందల సంవత్సరాల చరిత్ర గల జాన్ పహాడ్ దర్గా , కోరిన కోరికలు తీర్చే సైదన్న గా పేరున్న దర్గాలో నేడు అడుగడుగున దందాల మయంగా మారింది. ఎంతో నమ్మకంతో వచ్చే భక్తులను నిలువు దోపిడీ చేస్తుండడంతో భక్తులు నిరాశ చెందుతున్నారు. అడుగడుగున అక్రమ వసూళ్లు చేస్తూ సైదన్న దర్శనం డబ్బులతో ముడిపెడుతూ నిరుపేదలకు భారంగా మార్చుతున్నారు.

# స్మార్ట్ పేరు తో ప్రీపెయిడ్ మీటర్ల వద్దు

- కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి మేరకు రైతు డిస్కం ఏర్పాటు
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంత రాంబాబు
- కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం విద్యుత్ సంస్కరణలు
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మేరుగు సత్యనారాయణ

2లో



# రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన సింగరేణి సీఎంఓ డాక్టర్ కిరణ్‌రాజ్

- కార్మికుల సంక్షేమానికి యాజమాన్యం పెద్దపీట
- త్వరలో రామగుండంలో అధునాతన కార్డియాక్ క్యాథ్‌లాబ్
- ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు



6లో

# స్మార్ట్ పేరు తో ప్రీపెయిడ్ మీటర్ల వద్దు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి మేరకు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ రంగంలో సంస్కరణలు ను అమలు చేయుటకు మూడోవ డిస్కం రైతు డిస్కం పేరు తో ఏర్పాటుచేస్తుంది అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఖమ్మం సుందరయ్య భవన్ లో తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్త గా రైతు డిస్కం పై శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రా శ్రీనివాసరావు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. రౌండ్ టేబుల్ లో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2020 నుంచి విద్యుత్ రంగంలో సంస్కరణలు కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తుంది. ఒకే దేశం ఒకే విద్యుత్ విధానం లో భాగంగా విద్యుత్ పంపిణీ మౌలిక సదుపాయాల అభివృద్ధి పేరుతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రీవ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ ( ఆర్ డీఎస్ ఎస్) లో చేరాలని రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేస్తుంది.పార్లమెంటు లో విద్యుత్ సవరణ బిల్లు ప్రవేశపెట్టి డిల్లీ రైతు ఉద్యమం తో నిలుపుదల చేసింది కానీ దొడ్డి దారిన అమలు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వాలకు సర్కులర్ జారీ చేసి అమలుకోసం ఒత్తిడి పెంచింది. మే 23 శనివారం జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్ డీఎస్ ఎస్ లో చేరేందుకు ఆమోదం తెలిపింది. మన రాష్ట్రంలో దక్షిణ, ఉత్తర విద్యుత్ సరఫరా వ్యవస్థలు ఏర్పడి మెరగైన సేవాలు అందిస్తున్నాయి. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం మెప్పు కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకం గా వ్యవసాయం ప్రజా సేవా ప్రాజెక్టు లో కోసం తెలంగాణ రైతు పవర్ డ్రిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టిజిఆర్ పిడిసిఎల్) పేరు తో మూడోవ డిస్కం ను ఏర్పాటు చేసింది. రైతు డిస్కం ప్రధాన ఉద్దేశం విద్యుత్ లోడ్ ను విభజించి నాణ్యమైన సేవలు అందించడమే అయినప్పటికీ దీని వల్ల కొన్ని ప్రయోజనాలు, నష్టాలు ఉన్నాయాని అన్నారు స్మార్ట్ మీటర్ల కు అంగీకరిస్తే మీటర్ కు రూ 14 వందల రూపాయలు




ప్రోత్సాహక నగదు ఇస్తామని ఆఫర్ ఇస్తుంది. స్మార్ట్ మీటర్ల పేరు తో ప్రీ పెయిడ్ మీటర్ల పెట్టుటకు ప్రయత్నం చేస్తున్నారు. వ్యవసాయేతర విద్యుత్ పంపిణీ లో స్మార్ట్ మీటర్ల పెట్టడం జరుగుతుంది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రకటించారు. వ్యవసాయ విద్యుత్ పంపిణీ లో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ల కు స్మార్ట్ మీటర్ల పెట్టడం వ్యవసాయాన్ని రాష్ట్ర సామాజిక బాధ్యత నుంచి తప్పించి డబ్బులు వసూలు చేసే విధానం కు మార్గం సుగమం చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం మూడోవ డిస్కం ఏర్పాటు కు డిసెంబర్ 17 న జీవో 44 జారీ చేసింది. సిబ్బంది కేవలం రెండు వేల మంది ని కేటాయింపు చేశారు, రాష్ట్ర విద్యుత్ లో 42 శాతం రైతు డిస్కం పరిధి కి కేటాయించి రెండు వేల మంది సిబ్బంది తో సేవలు అందించడం ఎలా సాధ్యం అని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మేరుగు సత్యనారాయణ మాట్లాడుతూ అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు ప్రభుత్వ సంస్థల బకాయిలు విద్యుత్ రంగంలో నష్టం లో ఉంచుతున్నాయి. వాస్తవాలను విస్మరించి కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల స్మార్ట్ మీటర్ల ఉత్పత్తుల ను మార్కెట్ చేయుటకు మరియు విద్యుత్ పంపిణీ ప్రైవేటీకరణ కు చేస్తున్న కుట్రలో రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యం అవుతుంది. ఉచిత విద్యుత్ వినియోగదారులు (రైతులు) భారీ ఎత్తిపోతల ప్రాజెక్టులు మరియు మిషన్ భగీరథ లాంటి నీటి సరఫరా పధకాలను ప్రత్యేకం గా ఒకే డిస్కం ఉండటం వల్ల విద్యుత్ పంపిణీ లో అంతరాయాలు తగ్గవచ్చు కానీ బిల్లు వసూలు ఉండవు నిత్యం ఖర్చు ఉంటుంది. ప్రభుత్వం సకాలంలో బిల్లులు విడుదల చేయకపోతే రైతు డిస్కం నిర్వహణ కష్టం అవుతుంది దీని తో భవిష్యత్తులో వ్యవసాయ విద్యుత్ పంపిణీ ప్రైవేటీకరణ వైపు అడుగులు పడుతాయి. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ స్వయం సమృద్ధి సాధన స్వయం ప్రతిపత్తి ఉండాలి కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తో విద్యుత్ రంగంలో సంస్కరణలు ను , స్మార్ట్ ప్రీ పెయిడ్ మీటర్ల ను తిరస్కరించాలి ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సినీయర్ నాయకులు యం సుబ్బారావు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా, వాసిరెడ్డి ప్రసాద్ ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మేరగు రమణ, బివికై జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ నవీన్ రెడ్డి,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మధు, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, రైతు సంఘం జిల్లా నాయకులు ప్రతపనేని వెంకటేశ్వరరావు,వంకాయలపాటి వెంకటేశ్వరరావు, కుసుపూడి మధు,నాగంళ్ళ శ్రీధర్,పాపారావు, గోవిందరావు, నాగేశ్వరరావు రామారావు, కుమార్ తదితరులు పాల్గొన్నారు

# జాన్ పహాడ్ దర్గాలో అడుగడుగున అక్రమ వసూళ్లు

(మొదటి పేజీ తరువాయి)

జాన్ పహాడ్ దర్గా ప్రాంతంలో కొంత మంది కాంట్రాక్టుదారులు అధిక మొత్తంలో కాంట్రాక్టులు తీసుకుని, భక్తులు మరియు సాధారణ ప్రజల నుండి అన్యాయంగా అధిక ధరలు వసూలు చేస్తున్నారు. కాంట్రాక్టు పేరుతో భక్తులపై అధిక రేట్లు వసూలు చేస్తున్న అంశంపై చర్యలు తీసుకొని, రేట్ల పట్టికను ప్రజలకు అందు బాటులో ఉంచాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.



**అక్రమ వసూళ్లతో భక్తుల బెంబేలు**

మేకపోతు హలల్ చేయాలంటే రూ. 700 కోడి హలల్ కి రూ.500 చెల్లిస్తేనే హలల్ చేయడం జరుగుతుంది. దర్గా లోపల మొక్కులు చెలించాలన్న రూ. 1600, బైక్ పూజ కి 500, కారు పూజకి 2000 రూపాయలు డిమాండ్ చేస్తున్నారనీ భక్తులు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు.శుక్రవారం రోజు భక్తులు ఇదేమిటి ఇంత రేటు అని భక్తులు ప్రశ్నిస్తే వారిపై ప్రైవేట్ వ్యక్తులతో దాడి చేయించారని వాపోయారు. దర్గా లోపలకి పోవాలన్నా డబ్బులు చెలిస్తేనే లోపలకి అనుమతి అంటూ ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్నారు. వాక్ఫ బోర్డ్ అధికారులు మాకు ఏం తెలియనటుగా మాట్లాడుతున్నారు అని భక్తులు ఆరోపిస్తున్నారు.

**లోకల్ నాయకుల అండతో మూడు పువ్వులు ఆరు కాయలుగా దందా**

దర్గాకు కాంట్రాక్టర్లు ఎవ్వరు వచ్చిన లోకల్ నాయకుల అండతో మూడు పువ్వులు ఆరు కాయలుగా దందా చేస్తున్నారని స్థానికుల ఆరోపణ. వారి అండ ఉంటేనే దందా సాఫీగా సాగుతుందని లేకపోతే వారికి కష్టంగా మారుతుందని, ముడుపుల కోసం , దర్గా, కాంట్రాక్టర్లు,ప్రైవేట్ వ్యక్తులకు సహకరిస్తూ భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**నాడు ... నేడు వసూళ్ల తీరు మారలేదు..**

గతంలో కాంట్రాక్టర్ లు వక్ఫ బోర్డుకు సుమారు రూ.కోటి రూపాయల పైగా చెల్లించిన క్రమంలో వాటిని తిరిగి రాబట్టుకోడానికి ప్రైవేటు వ్యక్తులతో అదనపు వసూళ్లు చేస్తున్నారు. ప్రస్తుతం వర్ఫ్ బోర్డ్ ఆధ్వర్యంలో నిర్వహణలోనూ అవే ధరలు, అదనపు వసూళ్ల తీరు మారలేదు. ప్రతిరోజు లక్షలాది రూపాయలు పక్కదారి పడుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇకనైనా అధికారులు స్పందించి అక్రమ వసూళ్లకు అడ్డుకట్ట వేయాలని భక్తులు కోరుతున్నారు.

**నిర్లక్ష్య అధికారులపై చర్యలు తీసుకోవాలి**

దర్గా లో ఇంత దందా జరుగుతున్న ఏమి తెలియనట్లు వ్యవహరిస్తున్న వక్ఫ బోర్డు ఇన్స్పెక్టర్ ,నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వర్ఫ్ బోర్డు అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని భక్తులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు

## ప్రశ్నిస్తే నాపై దాడి చేశారు



జాన్ పహాడ్ దర్గాలో జరుగుతున్న అక్రమ వసూళ్లు అరికట్టాలని ప్రశ్నిస్తే నాపై దాడి చేశారని ఉపసర్పంచ్ నాగరాజు అన్నారు.అధికార పార్టీ నాయకులతో కలిసి జానపహాడ్ దర్గాలో దందా నిర్వహిస్తున్నారనీ ,దర్గాకు వచ్చే భక్తులనుండి ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు . స్థానికుడిని, ఉపసర్పంచ్ అయిన నాపైనే దాడులు చేస్తుంటే ఇక సామాన్య ప్రజలు, భక్తులు పరిస్తితి ఏమిటని ప్రశ్నించారు.ఉన్నత అధికారులు వాక్ఫ బోర్డ్ అధికారులు అధిక వసూళ్లకి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, భక్తులకు న్యాయం చేయాలని కోరారు.

**-నాగరాజు... జానపహాడ్ దర్గా ఉప సర్పంచ్**

# అర్హులైన గీత కార్మికులందరికీ పెన్షన్లు ఇవ్వాలి

- గీతపనివారాల సంఘం
- జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ
- "సురిగి చలపతి



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులందరికీ వృత్తి పెన్షన్లు ఇవ్వాలని గీతపనివారల సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సురిగి చలపతి ప్రభుత్వాన్ని కోరారు. సుమారు నాలుగున్నర సంవత్సరాల నుండి పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న గీత వృత్తిదారులు ఎదురుచూస్తున్నారనీ అన్నారు. 50 నుండి 55 సంవత్సరాలు పూర్తయినా కూడా గత నాలుగు సంవత్సరాల నుండి కొత్త పింఛన్లు ఇవ్వడంలో ప్రభుత్వం జాప్యం చేస్తున్నది అని మండిపడ్డారు. ఇప్పటికైనా అర్హులను గుర్తించి దరఖాస్తు చేసుకున్న గీత వృత్తిదారులకు పెన్షన్లు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. తాటి చెట్ల పైనుండి పడి అంగవైకల్యానికి గురై మరణించిన వారికి కూడా ఎలాంటి ఎక్స్ గ్రేషియా ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారు .భూమి లేని నిరుపేద గీత కార్మికులకు ప్రభుత్వం పెన్షన్లు మరియు ఎక్స్గ్రేషియాలను మంజూరు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..

# మైసిగండిలో ఐరావత్ ట్రేడర్స్ హెచ్ఎంటి రైస్ షాప్ ఓపెనింగ్

- ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(కడ్తాల్):** కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ టెంపుల్ దగ్గర రమావత్ ప్రవీణ్ కుమార్ స్థాపించిన ఐరావత్ ట్రేడర్స్ హెచ్ఎంటి రైస్ షాప్ ఓపెనింగ్ కు మహేశ్వరం శాసనసభ్యులు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషనర్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి ఎల్ హెచ్ పి హెచ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఐరావత్ ట్రేడర్స్ హెచ్ఎంటి రైస్ లాభాల బాటలో వెళ్లాలని ముందు ముందు ఇంకా చాలా అభివృద్ధి చెందాలని ఆకాక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఉద్యోగాలను ఇస్తుందని మాయ మాటలు చెప్పి గద్దె ఎక్కిన తర్వాత వారిని విస్మరించిందని అవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ యువత కాంగ్రెస్ పార్టీ మాటలను నమ్మకుండా స్వయంకృషితో ఎదిగే విధంగా ఐరావత్ ట్రేడర్స్ హెచ్ఎంటి రైస్ షాప్ పెట్టుకుని ముందడుగు వేయడం ఎంతో గొప్ప విషయమని అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రేమ జవహర్లాల్ నాయక్ సేవ్య నాయక్ శీను నాయక్ చిట్టి రమేష్ నాయక్ డైరెక్టర్ వీరయ్య మాజీ ఎంపీపీ ఆనంద్ మాజీ సర్పంచ్లు తులసి రామ్ నాయక్ లక్ష్మీ నరసింహ రెడ్డి శ్వేత భూనాథ్ మాజీ ఎంపిటిసి సక్రి నాయకులు నరసింహ రవి నాయక్ శీను నాయక్ ప్రవీణ్ నాయక్ దశరథ్ నాయక్ రాజశేఖర్ రమణ పత్తి సోమ్లా కృష్ణ కోట్యా మహేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి :** రెండు రోజుల క్రితం కురిసిన అకాల వర్షం, బలమైన ఈదురుగాలుల కారణంగా కడ్తాల్ మండల కేంద్రంలో నష్టపోయిన మామిడి తోటలను శుక్రవారం హార్టికల్చర్ విస్తరణాధికారి శ్రవణ్ సందర్శించారు. స్థానిక తోటల్లో గాలివాన ధాటికి నేలరాలిన మామిడి కాయలను, విరిగిపడిన చెట్ల కొమ్మలను ఆయన నిశితంగా పరిశీలించారు. పంట నష్టం వివరాలను, నష్టపోయిన రైతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో జరిగిన పంట నష్టంపై సమగ్ర నివేదికను తయారు చేసి, తదుపరి చర్యల కోసం ప్రభుత్వానికి నివేదిస్తామని అధికారి శ్రవణ్ రైతులకు హామీ ఇచ్చారు. హార్టికల్చర్ అధికారి పర్యటనలో పాల్గొన్న మండల కేంద్ర మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ చేతికొచ్చే దశలో ఉన్న మామిడి పంట ఈదురుగాలుల వల్ల నేలపాలవ్వడంతో రైతులు కోలుకోలేని విధంగా దెబ్బతిన్నారని పేర్కొన్నారు. ఎంతో పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంట కళ్లముందే నాశనమవ్వడంతో రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, దెబ్బతిన్న తోటలను పూర్తిస్థాయిలో అంచనా వేయాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన ప్రతి మామిడి రైతుకు తక్షణమే తగిన నష్టపరిహారం అందించి, ప్రభుత్వం వారిని అన్ని విధాలా ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు బాలయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల పునరావాస కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

- యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**యాదాద్రి జిల్లా , మే 29, క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలోని దివ్యాంగుల పునరావాస కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అందిస్తున్న సేవలు, పిల్లలకు కల్పిస్తున్న సౌకర్యాలపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో ప్రస్తుతం ఎంత మంది పిల్లలు ఉన్నారని, వారు ఏఏ వయస్సు వారు పిల్లలు ఉన్నారని వివరాలు తెలుసుకున్నారు. అలాగే పిల్లల సంరక్షణ, శిక్షణ కోసం ఎంత మంది సిబ్బంది పనిచేస్తున్నానీ అడిగి తెలుసుకున్నారు.పిల్లలకు అందిస్తున్న విద్య, పునరావాస సేవలు, ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కేంద్రానికి నిర్మిస్తున్న నూతన భవన పనులను పరిశీలించిన కలెక్టర్, నిర్మాణం ప్రస్తుతం ఏ దశలో ఉందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. భవనం త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంకా కేంద్రానికి అవసరమైన సదుపాయాలు ఏమున్నాయో వివరాలు అడిగి తెలుసుకొని, అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ విద్యా సంవత్సరంలో కేంద్రం నుండి పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రోత్సహించారు. దివ్యాంగ పిల్లలకు విద్యతో పాటు ఆత్మవిశ్వాసం కల్పించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యాన్ని అందించాలి

- యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి




**యాదాద్రి జిల్లా , మే 29. క్రైమ్ మిర్రర్ :** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించడంలో వైద్యులు, సిబ్బంది బాధ్యతతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పీహెచ్సీను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి రోజూ ఓ పి కి రోజు ఎంత మంది పేషెంట్లు వస్తున్నారని, రోగులకు అందుతున్న సౌకర్యాలపై వివరాలు సంబధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పీహెచ్సీలో ఎంత మంది సిబ్బంది పని చేస్తున్నారని,పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది అందరూ రెగ్యులర్గా విధులకు హాజరవుతున్నారా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సదుపాయాలను పరిశీలించిన కలెక్టర్, మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన ఏర్పాట్ల గురించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకొని, వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ నెలలో పీహెచ్సీలో ఎన్ని ప్రసవాలు జరిగాయనీ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఎన్ని డెలివరీలు నమోదయ్యాయనీ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు మరింత పెరిగేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని సూచించారు. గర్భిణులకు నాణ్యమైన వైద్య సేవలు అందించి, ప్రజల్లో ప్రభుత్వ దవాఖానలపై విశ్వాసం పెంచాలని అన్నారు. నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ రోగులను ఎలా ట్రాక్ చేస్తున్నారనీ అడిగి తెలుసుకున్నారు. షుగర్, బీపీ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి నిరంతరం ఫాలోఅప్ నిర్వహించాలని సూచించారు. ప్రతి నెల పీహెచ్సీల పనితీరుపై సమీక్ష నిర్వహిస్తామని, అందులో సిబ్బంది పనితీరుకు రేటింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ మెరుగైన వైద్య సేవలు అందించే బాధ్యత వైద్య సిబ్బందిపైనే ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన సేవలు అందేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి మనోహర్, డాక్టర్లు, సిబ్బంది,సంబధిత అధికారులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**చౌటుప్పల్, మే 29,క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పట్టణ కేంద్రం బంగారుగడ్డ కాలనీలోని తెలంగాణ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలలో తాత్కాలిక పద్ధతిలో బోధించేందుకు అతిథి అధ్యాపకుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చౌటుప్పల్ తెలంగాణ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ టీ.విజిత శుక్రవారం పత్రికకి ఇచ్చిన ఓ ప్రకటనలో తెలిపారు.కళాశాల స్థాయిలో గణితం,భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, వృక్షశాస్త్రం, జంతు శాస్త్రం, సంస్కృతం, ఆంగ్లం సబ్జెక్టులను బోధించేందుకు అలాగే పాఠశాల స్థాయిలో పిజిటి హిందీ,గణితం, టీజీటీ తెలుగు, ఆంగ్లము, గణితం,సాంఘిక శాస్త్రాలను ఆంగ్లంలో బోధించేందుకు సంబంధిత సబ్జెక్టులలో పోస్ట్ గ్రాడ్యుయేషన్, బిఈడి కలిగిన అర్హులైన అభ్యర్థులు బయోడేటా, సంబంధిత విద్యార్హత సర్టిఫికెట్ల జిరాక్స్ లతో వచ్చే నెల జూన్ 01వా తేదీ లోపు సంబంధిత పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ టి. విజిత పేర్కొన్నారు.

# నేడు ఎక్సైజ్ వాహనాల వేలం



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ప్రభుత్వ నిషేధిత నాటుసారా, బెల్లం పానకం, బెల్లం తదితర ఎక్సైజ్ నేరాల్లో స్వాధీనం చేసుకున్న ఫోర్ వీలర్స్, ఆటోలు, బైకులు మొత్తం 18 వాహనాలకు శనివారం రోజు ఉదయం 10 గంటలకు మార్కెట్ యార్డులో గల కల్వకుర్తి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో వేలంపాట నిర్వహిస్తున్నట్లు కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా ఎక్సైజ్ అధికారిని గాయత్రి ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. వేలం పాటలో పాల్గొనాలనుకునేవారు శనివారం ఉదయం 10 గంటల లోపు కార్యాలయంలో నిర్ణీత రుసుము డిపాజిట్ గా చెల్లించి వేలంలో పాల్గొనాల్సిందిగా వెంకటరెడ్డి కోరారు.

# ప్రారంభమైన పాలీ సెట్ కౌన్సిలింగ్ ప్రక్రియ

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** పాలీటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాలకు సంబంధించిన పాలిసెట్ కౌన్సిలింగ్ స్థానిక ఎస్ ఆర్ బి జిఎన్ఆర్ కళాశాల ఆడిటోరియంలో శుక్రవారం నాడు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకీరుల్లా ఒక ప్రకటనలో తెలిపారు. తొలిరోజు వివిధ స్లాట్లలో305 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా285 మంది హాజరయ్యారని వెల్లడించారు. జూన్ 1 వరకు కౌన్సిలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని విద్యార్థులు వేసవి దృష్ట్యా సకాలంలో హాజరు కావాలని కౌన్సిలింగ్ కోఆర్డినేటర్ డా.చందా సుధాకర్ విద్యార్థులకు సూచించారు.



# గడ్డి కాండాలను కాల్చడం భూసారానికి తీవ్ర నష్టం

**చౌటుప్పల్ మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు**



**చౌటుప్పల్, మే 29,క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండలంలోని వ్యవసాయ రంగంలో పంట కోతల తర్వాత రైతులు పొలాలలోని గడ్డి అవశేషాలను కాల్చివేయడం వల్ల భూమి సారానికి తీవ్ర నష్టం జరుగుతోందని వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తున్నారని మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు తెలిపారు. ముఖ్యంగా వరి, పత్తి పంటల కోత అనంతరం పొలాల్లో మిగిలే గడ్డి కాండాలను కాల్చడం వల్ల నేలలో ఉండే సూక్ష్మజీవులు నశించి భూసారం తగ్గిపోతుందని మండల వ్యవసాయ అధికారి పేర్కొన్నారు. పంట అవశేషాలను కాల్చడం ద్వారా వాతావరణ కాలుష్యం పెరగడమే కాకుండా, పొలాల్లోని జీవ వైవిధ్యానికి హాని కలుగుతోందన్నారు.దీంతో భూమి ఉత్పాదకత క్రమంగా తగ్గి రైతులకు ఆర్థిక నష్టం కలిగే ప్రమాదం ఉందని తెలిపారు. రైతులు పంట అవశేషాలను కాల్చకుండా వాటిని సేంద్రియ ఎరువులుగా మార్చుకోవాలని సూచిస్తున్నారు. అవశేషాలను నేలలో కలపడం ద్వారా భూమి సారవంతం పెరిగి, తదుపరి పంటలకు మేలు జరుగుతుందని చెప్పారు. అలాగే పంట అవశేషాలను పశువుల మేతగా, బయోగ్యాస్ తయారీలో లేదా కంపోస్ట్ తయారీలో వినియోగించుకోవచ్చని సూచించారు. రైతులు అవగాహనతో వ్యవహరించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని అలాగే సూక్ష్మ జీవులు పంట అవశేషాలు కాల్చటం ద్వారా చనిపోతునుయని వాటిని రక్షించి భూమి కీ మేలు చేయాలని కోరారు. అలాగే రైతులు జీలుగా, జనుము, విత్తనాల్ని వెద జల్లుకొని వాటిని 50 శాతం పూత దశలో దున్నడం వలన భూమికి సేంద్రీయ నత్రజని అందుతుందని తెలిపారు. ఈ విత్తనాలు 50 % సబ్సిడీ కి పిఏసిఎస్ చౌటుప్పల్ నందు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినయోగం చేసుకోవాలని తెలిపారు.

# నేలకొండపల్లి బౌద్ధ స్తూపానికి అంతర్జాతీయ రూపురేఖలు!

**మంత్రి పొంగులేటి ఆదేశాలతో రూపుదిద్దుకుంటున్న సమగ్ర మాస్టర్ ప్లాన్**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** నేలకొండపల్లి బౌద్ధ మహాస్తూపాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కసరత్తును వేగవంతం చేసింది. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ క్షేత్రం అభివృద్ధి కోసం రూ. 2.50 కోట్ల నిధులు మంజూరైన సంగతి తెలిసిందే. అయితే ఈ నిధులతో పాటు ఈ చారిత్రక క్షేత్రానికి అంతర్జాతీయ స్థాయి హంగులు అద్దేందుకు ఇంకా ఎంత వ్యయం అవుతుంది, ఎలాంటి పనులు చేపట్టాలనే అంశాలపై సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేయాలని మంత్రి గారు ఆదేశించిన నేపథ్యంలో గురువారం వారసత్వ శాఖ ఉన్నత స్థాయి బృందం ఇక్కడ క్షేత్రస్థాయి పరిశీలన జరిపింది. డి.పి.ఆర్ రూపకల్పన కోసం ఉన్నత స్థాయి బృందం: తెలంగాణ వారసత్వ శాఖ డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాటి బుద్ధవనం ప్రాజెక్ట్ మెంటార్ సి.ఆంజనేయ రెడ్డి నేతృత్వంలోని ఉన్నతాధికారులు, పురావస్తు నిపుణుల బృందం నేలకొండపల్లి బౌద్ధ స్తూపాన్ని విస్తృతంగా పరిశీలించింది. మంజూరైన రూ. 2.50 కోట్ల నిధుల వినియోగంతో పాటు, భవిష్యత్ నిధుల అంచనాలు, ల్యాండ్ స్కేపింగ్, పర్యాటక హంగుల రూపకల్పనపై నిపుణుల బృందం క్షేత్రస్థాయిలోనే సుదీర్ఘంగా సమీక్షించింది.

**ఎన్‌జీఆర్ఐ సహకారంతో భూగర్భ సర్వే:**

మాస్టర్ ప్లాన్‌లో భాగంగా కేవలం ఉపరితల తవ్వకాలకే పరిమితం కాకుండా ఎన్‌జీఆర్ఐ సహకారంతో భూగర్భ జియోఫిజికల్ సర్వే నిర్వహించాలని నిర్ణయించారు. దీనిద్వారా భూగర్భంలో దాగివున్న చారిత్రక అవశేషాలను శాస్త్రీయంగా వెలికితీసి రక్షించనున్నారు అలాగే పర్యాటక వసతుల విస్తరణ కోసం సుమారు నాలుగు ఎకరాల భూమిని సేకరించాలని తీర్మానించారు.

**ఆధునిక పర్యాటక వసతులు:**

ఇక్కడ పర్యాటకుల కోసం చరిత్రను ప్రతిబింబించే త్రీడీ ఇంటర్ప్రిటేషన్ సెంటర్ ఆడియో-విజువల్ గ్యాలరీలు ఓపెన్ ఎయిర్ అంఫీ థియేటర్ అంతర్జాతీయ స్థాయి వాకింగ్ మార్గాలు లైటింగ్ వంటి మౌలిక వసతులను ఈ నివేదికలో చేర్చనున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు, పూర్తి వ్యయ అంచనాలతో కూడిన ఈ 'సమగ్ర నివేదిక' ను రాబోయే రెండు నెలల్లో ప్రభుత్వానికి సమర్పిస్తామని వారసత్వ శాఖ డైరెక్టర్ వెల్లడించారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ కు వినతిపత్రం అందజేత



**చౌటుప్పల్, మే 29, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పాత ఫర్నిచర్ షాప్ ల వల్ల ఇబ్బంది పడుతున్న విశ్వకర్మ కుటుంబాలకు న్యాయం చేయవలసిందిగా చౌటుప్పల్ పురపాలక చైర్పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ కు శుక్రవారం శ్రీ గోవిందమ్మ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గుడి నిర్మాణ కమిటీ ప్రధాన కార్యదర్శి నాగవాచారి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి ప్రపంచంలో చేతి వృత్తులు కనుమరుగైన సమయంలో కులవృత్తిని కాపాడాలని విశ్వకర్మలు చేస్తున్న కృషిని ప్రజా నాయకులు, మేధావులు, కుల పెద్దలు గ్రహించి వారికి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందజేయాల్సిందిగా కోరారు. అలాగే పాత ఫర్నిచర్ షాప్ ల వల్ల మనుమయ కుటుంబాల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని ఇప్పటికైనా ప్రతి ఒక్కరు మేలుకొని ఈ పోరాటంలో భాగస్వామ్యులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు దేవరకొండ బాబు చారి తదితరులు పాల్గొన్నారు.

# దానం చేసే గుణం లేని వ్యక్తులు ఎమ్మెల్యే ను విమర్శించడం విడ్డూరంగా ఉంది

**పేద ప్రజల సంక్షేమం కోసం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నిరంతరం కృషి**

**ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి.**

**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత**





**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** మునుగోడు నియోజకవర్గంలోని పేద ప్రజల సంక్షేమం కోసం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని 97మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎమ్మెల్యే చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. మునుగోడు నియోజకవర్గంలో దాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం ఇస్తున్న హమాలి, లారీ ట్రాన్స్పోర్ట్ ఖర్చులు అదనంగా రైతులపై భారం పడుతుందని అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పది లక్షల ఇరవై వేల రూపాయలు సొంతంగా ఎమ్మెల్యే చెల్లించాడని ఈ సందర్భంగా గుర్తు చేశాడు. బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతానికి సాగునీరు అందించేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించి కాల్వ పనులు ప్రారంభమయ్యాయి అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం మునుగోడు ఎమ్మెల్యే అహర్నిశలు కృషి చేస్తుంటే ఒక్క రూపాయి కూడా ప్రజలకు దానం చేసే గుణం లేని వ్యక్తులు కూడా ఈరోజు ఆయనను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. జూన్ 2 తేదీ నుండి కాంగ్రెస్ ప్రభుత్వం రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదన్నారు. అలాగే పదేళ్లుగా కేసీఆర్ ప్రభుత్వం ఇవ్వలేని నూతన పెన్షన్లు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలులోకి తెస్తుందని అర్హులైన ప్రతి ఒక్క పెన్షన్ దారులు దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చండూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్,కాంగ్రెస్ నాయకులు నారబోయిన రవి ముదిరాజ్,పాల్వాయి చెన్నారెడ్డి, వెదిరే విజేందర్ రెడ్డి,,బూడిద లింగయ్య యాదవ్,మిరియాల వెంకటేశ్వర్లు,,వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**యాదాద్రి జిల్లా, మే 29, క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, తో కలిసి తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల నిర్వహణపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జూన్ 2న జరుపుకొనే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లపై అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిందిగా సూచించారు. తెలంగాణ అవతరణ దినోత్సవం రోజున జాతీయ పతాకావిష్కరణలో భాగంగా కలెక్టరేట్ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, ప్రముఖులకు, పుర ప్రముఖులకు, అతిథులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఆహ్వాన పత్రాలను అందజేయాలని, ప్రోటోకాల్ నిర్వహణ నియమాల ను అనుసరిస్తూ ప్రముఖులు, మీడియా, తదితర సీటింగ్ గ్యాలరీలను జాగ్రత్తగా ఏర్పాటు చేయాలని, జిల్లా ప్రగతిపై రూపొందించే సందేశం కాపీలను సీపీఓ తయారు చేయాలని పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను విద్యాశాఖ అధికారులు చేపట్టాలన్నారు. అలాగే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, విద్యుత్తు సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతరం సరఫరా జరిగే విధంగా విద్యుత్ శాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకుండా సంబంధిత శాఖల అధికారులు తగు ఏర్పాట్లను ముందస్తు జాగ్రత్తలతో నిర్వహించాలని స్పష్టం చేశారు. తాగునీరు, స్నాక్స్ వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని, అమరవీరుల స్థూపం, స్టేజ్ అలంకరణ లను పటిష్టంగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి,కలెక్టరేట్ ఏవో అంజి రెడ్డి,మునిసిపల్ కమిషనర్ లు, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొరటికల్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం

**ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం**

**ఆత్మకూరు(ఎం),మే29/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనానికి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో శుక్రవారం రోజు స్లాబ్ పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొరటికల్ సర్పంచ్ కట్టెకోల సుశీల హనుమంతు గౌడ్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కందటి అనంత రెడ్డి,ఉప సర్పంచ్ మామిడి నర్సిరెడ్డి,పిఆర్డీ మంగళ నాయక్,ఏఈ సుధాకర్, నాయకులు కట్టెకోల సురేందర్, మామిడి రాంరెడ్డి,చిన్నం నర్సయ్య,కోలా అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేత



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం చిన్న కాపర్తి గ్రామానికి చెందిన సిపిఎం సభ్యులు, అడ్వకేట్ లోడె విష్ణుమూర్తి ( 51) అకాల మరణం పట్ల వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం నాడు సిపిఎం సభ్యులు 8000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ మేరకు సిపిఎం మండల నాయకులు కోనేటి రాములు, శాఖ కార్యదర్శి వీరమళ్ళ వెంకటేష్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రూపని ఇద్దయ్య,రుద్రారపు పార్వతమ్మ, శిరసు హన్మయ్య, మామిడి గణేష్, విష్ణుమూర్తి,మామిళ్ళ చిన్న వెంకటయ్య,నకిరేకంటి నాగరాజు,లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణాపూర్ గని విస్తరణకు పరిహార అటవీ పెంపకంపై స్థల పరిశీలన

**అటవీయేతర భూమి అనుకూలతను పరిశీలించిన అటవీ శాఖ అధికారులు**

**పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యం: సింగరేణి**

**మందమర్రి, మే 29 (క్రైమ్ మిర్రర్):** మందమర్రి ఏరియాలో ప్రతిపాదిత రామకృష్ణాపూర్ ఉపరితల గని విస్తరణకు సంబంధించి సేకరించాల్సిన అటవీ భూమికి బదులుగా చేపట్టనున్న పరిహార అటవీ పెంపకం కోసం ప్రతిపాదించిన భూమిని అటవీ శాఖ అధికారులు పరిశీలించారు. ఈ మేరకు డీఎఫ్వో రాహుల్ కిషన్ జాదవ్, ఐఎఫ్ఎస్ ఆధ్వర్యంలో సింగరేణి అధికారులతో కలిసి శ్రీరాంపూర్ ఏరియాలోని సింగపూర్ గ్రామ పరిధిలో స్థల పరిశీలన చేపట్టారు. శ్రీరాంపూర్ ఉపరితల గని డంప్ యార్డ్ కోసం సింగరేణి సంస్థ సేకరించిన భూమిని పరిహార అటవీ పెంపకానికి అనుకూలంగా ప్రతిపాదించారు. స్థల పరిశీలన సందర్భంగా భూమి భౌగోళిక పరిస్థితులు, విస్తీర్ణం,మట్టిగుణాలు, నీటి లభ్యత, చేరుకునే సౌకర్యాలు, భవిష్యత్ అటవీ అభివృద్ధికి ఉన్న అవకాశాలు తదితర అంశాలను అధికారులు సమగ్రంగా పరిశీలించారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణతో పాటు సంబంధిత శాఖల అధికారులు ఈ పరిశీలనలో పాల్గొన్నారు. అనంతరం అటవీ శాఖ అధికారులు భూమి అనుకూలతపై తమ సాంకేతిక అభిప్రాయాలను వెల్లడించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, పర్యావరణ నిబంధనలు, అవసరమైన ప్రమాణాలను పాటిస్తూ తదుపరి చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. సింగరేణి సంస్థ గనుల విస్తరణతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా సమాన ప్రాధాన్యం ఇస్తోందని అధికారులు తెలిపారు. చట్టపరమైన అన్ని అనుమతులు పొందిన తర్వాతే గని విస్తరణ పనులు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జీఎం ఎస్వో టు జీఎం జి.ఎల్. ప్రసాద్, డీజీఎం సర్వే దేశాయ్, ఆర్కేఓసీ మేనేజర్ పంకజ్, ఫారెస్ట్ అధికారి నవీన్, ఎస్టేట్ ఆఫీసర్ నవనీత్, జూనియర్ సర్వే ఆఫీసర్ నరేష్తో పాటు ఇతర ఉన్నతాధికారులు, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# ఓటర్ల జాబితాలో పారదర్శకత, ఖచ్చితత్వాన్ని పాటించాలి

యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**యాదాద్రి జిల్లా, మే 29, క్రైమ్ మిర్రర్:** రాజకీయ పార్టీల ప్రతినిధులు నియోజక వర్గాలలోని బూత్ ల వారీగా బి ఎల్ వో లను నియమించుకుని ఎస్. ఐ ఆర్. ప్రక్రియకు సహకరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో ఎస్ ఐ ఆర్ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బూత్ స్థాయి ఏజెంట్లు రాజకీయ పార్టీలకు అధికారిక ప్రతినిధులుగా వ్యవహరిస్తారని,అలాగే ఎస్. ఐ ఆర్ కార్యక్రమాల పారదర్శకత ను పర్యవేక్షిస్తారన్నారు. ఎస్. ఐ ఆర్ విధానాలను అర్థం చేసుకోవడంలో సహాయ పడతారని, వారు నమోదు, తొలగింపు లేదా మార్పుల కోసం ఫారాలను సరిగ్గా ఎలా పూరించాలో పౌరులకు మార్గ నిర్దేశం చేయడం జరుగుతుందన్నారు.అర్హత ఉన్న ఏ ఒక్క ఓటరును కూడా విస్మరించకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకుంటారని కలెక్టర్ స్పష్టం చేశారు. బూత్ స్థాయి ఏజెంట్లు బూత్ స్థాయి అధికారి, ఎన్నికల నమోదు అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులతో సమన్వయంతో పని చేయాల్సి ఉంటుందని, అలాగే సవరణ సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలకు తప్పక హాజరు కావాల్సి ఉంటుందని, ఓటర్ల జాబితాలలో పారదర్శకత, ఖచ్చితత్వాన్ని మెరుగు పరచడానికి ప్రత్యేక విస్తృత సవరణ కార్యక్రమాలలో బూత్ స్థాయి ఏజెంట్లు చురుగ్గా పాల్గొనాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసిందని,బూత్ స్థాయి ఏజెంట్లను నియమించనీ రాజకీయ పార్టీలు ప్రతినిధులు వెంటనే నియమించుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, జేపీసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి,వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ రంగ సమస్యలపై గ్రేటర్ వెస్ట్ సిటీ బిల్డర్స్ అసోసియేషన్ చర్చ...



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** గ్రేటర్ వెస్ట్ సిటీ బిల్డర్స్ అసోసియేషన్ కార్యనిర్వాహక వర్గ సభ్యుల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సెంట్రింగ్ కాంట్రాక్టర్ల సమ్మె, నిర్మాణ రంగం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై ప్రధానంగా చర్చించారు. అసోసియేషన్ చైర్మన్ మిరియాల రాఘవరావు మాట్లాడుతూ ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల దృష్ట్యా సెంట్రింగ్ కాంట్రాక్టర్లు రేట్లు పెంచమనడం సమంజసం కాదని, రంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సమ్మె విరమించాలని కోరారు. జనరల్ సెక్రెటరీ పి.బి.ఎస్. విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్ అధ్వాన్నంగా ఉందని, భవన నిర్మాణం పూర్తయిన తర్వాత కూడా ట్రాన్స్‌ఫార్మర్ల కేటాయింపును ఆక్యుపెన్సీ సర్టిఫికేట్‌తో ముడిపెట్టడం వల్ల కస్టమర్లతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, కాబట్టి ఆ నిబంధన లేకుండా చూడాలన్నారు. గతంలో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో తగ్గించినట్లుగానే, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా రిజిస్ట్రేషన్ ఛార్జీల శాతాన్ని తగ్గించి వినియోగదారులకు చేయూతనివ్వాలని కోరారు. భవన అనుమతుల సమయంలో ప్రభుత్వం వసూలు చేసే లేబర్ సెస్ నిధుల నుంచే సెంట్రింగ్ కాంట్రాక్టర్లకు న్యాయం చేయాలని టెక్నికల్ అడ్వైజర్ సుమా రామకృష్ణ కోరారు. ఈ సమావేశంలో పులి మురళి, ఉపేందర్ రెడ్డి, చక్రపాణి, వాసుదేవరావు, రామకృష్ణ, విజయ ప్రతాపరెడ్డి, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన సింగరేణి సీఎంఓ డాక్టర్ కిరణ్‌రాజ్

- కార్మికుల సంక్షేమానికి యాజమాన్యం పెద్దపీట
- త్వరలో రామగుండంలో అధునాతన కార్డియాక్ క్యాథ్‌లాబ్
- ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు





**రామకృష్ణాపూర్, మే 29 (క్రైమ్ మిర్రర్):** సింగరేణి సంస్థ కార్మికులు,వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా వైద్య సేవలను మరింత బలోపేతం చేస్తున్నట్లు సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్‌రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం రామకృష్ణాపూర్‌లోని సింగరేణి ఏరియా ఆసుపత్రిని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్య సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం విషయంలో సింగరేణి యాజమాన్యం ఎట్టి పరిస్థితుల్లోనూ వెనకడుగు వేయదని సీఎంఓ స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖలో కీలక మార్పులు తీసుకువస్తూ ఆసుపత్రులకు అవసరమైన అన్ని రకాల వసతులను మేనేజ్‌మెంట్ సమకూరుస్తోందని తెలిపారు.ఇందులో భాగంగానే ఇటీవల ఆర్కేపీ ఆసుపత్రికి సరికొత్త అధునాతన వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వెల్లడించారు.వైద్యుల కొరతను అధిగమించేందుకు స్పెషలిస్ట్ డాక్టర్ల రిక్రూట్‌మెంట్ ప్రక్రియ కొనసాగుతోందని,అలాగే జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ల నియామకాలు కూడా చేపడుతున్నట్లు తెలిపారు.ఈ నియామకాలు పూర్తయితే కార్మికులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఇటీవలి కాలంలో గుండె జబ్బుల బారిన పడుతున్న వారి సంఖ్య పెరుగుతోందని డాక్టర్ కిరణ్‌రాజ్ ఆందోళన వ్యక్తం చేశారు.దీనిని దృష్టిలో ఉంచుకుని అత్యవసర సమయాల్లో కార్మికులకు తక్షణ వైద్యం అందించేందుకు రామగుండం ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేకంగా అధునాతన కార్డియాక్ క్యాథ్‌లాబ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. యాజమాన్యంతో చర్చించి త్వరలోనే దీనిని ప్రారంభించనున్నట్లు తెలిపారు.గుండెపోటు వచ్చిన తొలి గంటలో క్యాథ్‌లాబ్ ద్వారా చికిత్స అందిస్తే 99 శాతం మంది ప్రాణాలను కాపాడవచ్చని ఆయన వివరించారు.కార్మికుల్లో సింగరేణి వైద్య వ్యవస్థపై నమ్మకాన్ని,సానుకూల దృక్పథాన్ని పెంపొందించడంలో యాజమాన్యంతో పాటు మీడియా పాత్ర కూడా కీలకమని అభిప్రాయపడ్డారు.

# నిర్మాణ రంగం సమస్యలను దృష్టిలో పెట్టుకుని సెంట్రింగ్ కాంట్రాక్టర్ లు సమ్మె విరమించాలి


గ్రేటర్ వెస్ట్ సిటీ బిల్డర్స్ అసోసియేషన్ సూచన..



**మియాపూర్ క్రైమ్ మిర్రర్:** గ్రేటర్ వెస్ట్ సిటీ బిల్డర్స్ అసోసియేషన్ కార్యనిర్వాహక వర్గ సభ్యుల సమావేశమును గురువారం నాడు నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్యంగా సెంట్రింగ్ కాంట్రాక్టర్ల సమ్మె, నిర్మాణరంగం ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించడం జరిగింది. సమావేశంలో అసోసియేషన్ చైర్మన్ మిరియాల రాఘవరావు మాట్లాడుతూ సెంట్రింగ్ కాంట్రాక్టర్ల సమ్మె ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల దృష్ట్యా రేట్లు పెంచమనడం సమంజసం కాదని అన్నారు. నిర్మాణరంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సెంట్రింగ్ కాంట్రాక్టర్లు సమ్మె విరమించాలని కోరారు.అసోసియేషన్ ప్రెసిడెంట్.రాజా రెడ్డి మాట్లాడుతూ ఒకపక్క జరుగుతున్న యుద్ధాల వల్ల పెరుగుతున్న మెటీరియల్ ధరలు తోపాటు ఈ సమ్మె కారణంగా చిన్న బిల్డర్స్ చాలా సమస్యలను ఎదుర్కొంటున్నట్టుగా వాపోయారు. అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ స్వప్న శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం మార్కెట్ విలువలను పెంచడానికి చేస్తున్న ప్రయత్నాలు ఈ సమయంలో చాలా ఇబ్బందిగా ఉంటుందని మరియు ఎస్ ఎఫ్.టి రేట్లు పెరగకుండా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పి.బి.ఎస్. విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్ అద్వానంగా ఉందని, బిల్డింగ్ కంప్లీట్ అయిన తర్వాత కూడా ట్రాన్స్ఫార్మర్స్ పొందడంలో ఎదురవుతున్న ఇబ్బందులు దాని కారణంగా కస్టమర్ల ద్వారా జరుగుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వము ట్రాన్స్ఫార్మర్లు ఆక్యుపెన్సి సర్టిఫికెట్ తో ముడి పెట్టకుండా పనిచేసుకునే విధంగా చూడాలని రిజిస్ట్రేషన్ చార్జెస్ పర్సంటేజ్ ని లొగడ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ సమయంలో తగ్గించినట్లుగా, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా తగ్గించి కస్టమర్స్ కు చేయూతను అందించాలని కోరారు. టెక్నికల్ అడ్వైజర్ సుమా రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం బిల్డింగ్ పర్మిషన్ టైం లో కలెక్ట్ చేస్తున్న లేబర్ సెస్ నుండి సెంట్రింగ్ కాంట్రాక్టర్లకు న్యాయం చేయాలని కోరారు ఈ సమావేశంలో పులి మురళి , ఉపేందర్ రెడ్డి, చక్రపాణి, వాసుదేవరావు, రామకృష్ణ, విజయ ప్రతాపరెడ్డి, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాన్ని ఉవ్వెత్తున నడుపుతున్న వివోఏలు

12వ రోజుకు చేరిన వివోఏల దీక్షలు



**ఆత్మకూరు(ఎం),మే29/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)లో వివోఏలు తమ డిమాండ్ల సాధనకు ఉద్యమాన్ని ఉవ్వెత్తున నడిపిస్తున్నారు.మండల మహిళ సమాఖ్య కార్యాలయం ఎదుట వివోఏలు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు పన్నెండవ రోజు కొనసాగాయి.వివోలకు ఉద్యోగ భద్రత కల్పించాలని,వేతనాలు ఇరవై వేలు ఇవ్వాలని,అర్హులైన వివోలకు సీసీలుగా ప్రమోషన్లు ఇవ్వాలనే డిమాండ్స్ తో ఈ దీక్షలు నడుస్తున్నాయి. ప్రభుత్వం,అధికారులు తక్షణమే వివోఏల న్యాయమైన డిమాండ్స్ ను పరిష్కారం చేయాలని కోరారు.ఈ దీక్షల్లో వివోఏ జేఏసి నాయకులు తుమ్మల సరితా, కదారి నిర్మల,బూడిద సుచరిత, ఉప్పల విజయ,మచ్చ సోమయ్య,తవిటి స్వప్న, నాగభూషణం,కొరకొప్పుల సుధాకర్,వేముల నర్సింహ్మా, వేములకొండ శ్రీనివాస్,పోలేపాక భాగ్యమ్మ,ఎం విజయలక్ష్మి, యాస మహేశ్వరి,కానుకుంట్ల శ్రీనివాస్,నామాల రాజు,మేడి రామ్ లక్ష్మణ్, పులుసాని సునీత,కాన్ రాజు నాగరాణి, మందుజు జయమ్మ,కాసాని ధనమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# యశోద హాస్పిటల్ హైదరాబాద్ సోమాజిగూడ లో గ్యాస్టిక్ క్యాన్సర్ కు అరుదైన శాస్త్ర చికిత్స

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** యశోద మెడికల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ డాక్టర్ లాపరోస్కోపిక్ మరియు రోబోటిక్ సర్జన్ వై శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ఇటీవలే ఖమ్మం ప్రాంతానికి చెందిన ఒక పేషెంట్ పిత్తాశయం క్యాన్సర్ తో యశోద హాస్పిటల్ ను సంప్రదిస్తే ఆమెకు లివర్ ఫంక్షన్ టెస్ట్ లు చేసి అడ్వాన్సు లాపరోస్కోపిక్, రోబోటిక్ సర్జరీ తో అరుదైన శాస్త్ర చికిత్స అందించామని పేర్కొన్నారు గాలి బ్లాడర్ లో ఎక్కువ రోజులు స్టోన్స్ పెట్టుకున్న ఈ సమస్య వస్తుందని అన్నారు ఈరోజుల్లో గ్యాస్టిక్ క్యాన్సర్లు చాలా ఎక్కువగా ఉన్నాయని సమయానికి ఆహారం తీసుకోకపోవడం వల్ల జంక్ ఫుడ్ సిగరెట్స్ మద్యపానం మరి కొంతమందికి వారస్వతంగా ఆడవాళ్లకు మగవాళ్లకు అందరికీ వస్తుందని తెలిపారు వారసత్వంగా వచ్చే క్యాన్సర్లు ఈ జనరేషన్ వాళ్ళు కూడా వచ్చే అవకాశలు ఎక్కువ ఉన్నాయి తక్కువ వయసు వాళ్లకు కూడా వస్తాయి కొంతమంది ఫాస్టింగ్ చేసి వెయిట్ లాస్ అయ్యే వాళ్లకు మరియు ఫ్యామిలీ హిస్టరీ ఉండేవాళ్లు ఎక్కువ అవకాశలు ఉన్నాయన్నారు . వాళ్ల పేరెంట్స్ కి ఎప్పుడైతే క్యాన్సర్ వచ్చిందో టెన్ ఇయర్స్ ముందే రెగ్యులర్ గా ఫాలోఅప్ చేసుకోవాలి 5 ఇయర్స్ కి ఒకసారి ఎండోస్కోప్ రెగ్గర్ అల్ట్రా సౌండ్ టెస్టులు చేయించుకుని ఫాలో అప్ చేసుకుంటే సింపుల్గా కంట్రోల్ చేసుకోవచ్చు రెగ్యులర్ గా కడుపునొప్పి బరువు తగ్గటం ఆకలి




లేకపోవడం వాంతులు అవ్వడం లక్షణాలు ఉంటే అడ్వాన్స్ స్టేజ్ లో ఉన్నట్టు వెంటనే సంబంధించిన డాక్టర్ ను సంప్రదించాలని అన్నారు పేగు సర్జరీ చేస్తే మూడు నాలుగు రోజుల్లో డిశ్చార్జ్ అవుతారు మోస్ట్ డేంజర్ గాలి బ్లాడర్ క్యాన్సర్ అవుట్ సైడ్ ఫుడ్ మ్యాగ్జిమం అవాయిడ్ చేయాలి నిద్ర మంచిగుండాలి ఎక్కువ స్టైయిన్ పడొద్దు మానసిక ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా ఉండాలి మన యశోద హాస్పిటల్ హైదరాబాద్ సోమాజిగూడ లో అడ్వాన్స్ కీమోథెరపీ రేడియోథెరపీ మరియు అన్ని విధాల క్యాన్సర్లకు అతి తక్కువ ఖర్చుతో వైద్య సదుపాయం అందుబాటులో ఉంది అని అన్నారు . ఈ కార్యక్రమంలో శ్రీధర్ రావు నాగార్జున బాల కృష్ణ పాల్గొన్నారు.

# గ్రామీణుల్లో మట్టిలో మాణిక్యాలను వెలుగులోకి తెద్దాం..

- క్రీడలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట.
- క్రీడా శాఖల మంత్రి వాకిటి శ్రీహరి.
- ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన మంత్రి,ఎమ్మెల్యే

**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** గ్రామీణ ప్రాంతాల్లోని యువతి యువకులను క్రీడల్లో ప్రోత్సహించి మట్టిలో మాణిక్యాలుగా వెలుగులోకి తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక,మత్య, యువజన,క్రీడా శాఖల మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి ఇందిరమ్మ ఇల్లు, వేములనర్వ గ్రామంలో సిసి రోడ్డు భూమిపూజ, కేశంపేట ఎడ్యుకోజు అకాడమీలో నిర్వహించిన క్రీడల బహుమతి ప్రధానోత్సవం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ప్రతి ఒక్క క్రీడాకారులు కసితో ఆడితేనే మంచి ఫలితాలను పొందుతారన్నారు. నేటి యువకులు క్రీడలను ఆడుతూ ఫోన్లో చిత్రీకరించి లైకులు, షేర్ల ద్వారా క్రీడలు ఆడొద్దని కష్టపడి క్రీడలను ఆడితే ప్రపంచమే క్రీడాకారులుగా లైక్ చేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడానికే రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్పు పోటీలను నిర్వహిస్తుందన్నారు. క్రీడాకారులు క్రీడలను ఆడేందుకు ఐదు మంది ఉన్న ఎక్కడికైనా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం మీ ముందుకు వస్తుందన్నారు.




ప్రపంచ స్థాయిలో ఆడే విధంగా క్రీడాకారులను భూతద్దంలో వెలుకి తీసి విధంగా గ్రామీణ మండల జిల్లా రాష్ట్ర స్థాయితోపాటు దేశం గర్వించే దగ్గరకు ప్రోత్సాహం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకోజు అకాడమీ డైరెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనుమాగల్ల రమేష్, మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి, గూడ వీరేష్, మహిళా అధ్యక్షురాలు రాణి, సర్పంచులు సురేష్ రెడ్డి, బొజ్జం సంతోష శ్రీశైలం, నాగేష్, భాస్కర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సుజాత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, నాయకులు శ్రీధర్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి,జగదీష్ అప్ప,రమణ గౌడ్,పాండు గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, మధు, పురుషోత్తం రెడ్డి, ఉపేందర్ రెడ్డి, రఘుపతి, గిరి యాదవ్, కోడూరు రాములు,తైద పర్వతాలు, కోడూరు నర్సింలు, ప్రకాష్ గౌడ్, కిరణ్, రావుల పెంటయ్య, భీమయ్య, రూప్ల నాయక్ రమేష్ కురుమ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో పింఛన్లను సకాలంలో ఇవ్వడం లేదని రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన పింఛనుదారులు

**ఆత్మకూరు(ఎం),మే29/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామం శుక్రవారం రోజున కొలనుపాక గ్రామస్తులు ఆలేరు -సిద్దిపేట రోడ్డుపై సకాలంలో పింఛన్లు ఇవ్వడం లేదని పింఛని దారులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గుజ్జ కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రతినెల పింఛను తీసుకోవాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నామని ప్రతి నెల 20 తారీకు లోపల పించన్ ఇవ్వాలని,వృద్ధులకు 2016,వికలాంగులకు 40016లు ఇవ్వవలసి



ఉండగా వృద్ధులకు 2000 వికలాంగులకు 4000 రూపాయలు ఇస్తున్నారు. మీది 16 రూపాయలు కూడా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గ్రామంలో సుమారు 1300 పింఛనుదారులు ఉంటారు. ఈ గ్రామానికి ప్రత్యేకంగా పింఛన్ దారులకు ఇద్దరు అధికారులను కేటాయించాలని వారు సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వృద్ధులు,వికలాంగులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు




# దత్తప్పగూడెం ముసిపట్ల మోత్కూరు రహదారి దుస్థితిపై బీజేపీ నిరసన

**రోడ్లు బాగుంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి**

**ప్రజల ప్రాణాలను కాపాడండి రహదారిని వెంటనే పునర్నిర్మించండి**

**ఆత్మకూరు(ఎం),మే29/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం దత్తప్పగూడెం నుండి ముసిపట్ల మీదుగా మోత్కూరు వరకు ఉన్న రహదారి అధ్వాన్న స్థితికి చేరుకోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని బీజేపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, రహదారి పూర్తిగా దెబ్బతినడంతో వాహనదారులు, పాదచారులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించడంలో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అలాగే, రహదారికి ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించి,ఆధునిక ప్రమాణాలతో విశాలమైన నూతన రహదారిని నిర్మించాలని డిమాండ్ చేశారు. రాత్రి వేళల్లో వీధి దీపాలు సరిగా వెలగకపోవడంతో ప్రమాదాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారి పునర్నిర్మాణ పనులు చేపట్టడంతో పాటు వీధి దీపాల సమస్యను పరిష్కరించాలని కోరారు. ప్రజల భద్రత, ప్రయాణ సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, కిషన్ మోర్చా అధ్యక్షులు బిముడి తిరుమలరెడ్డి, ఉపాధ్యక్షులు గుంటి సతీష్, నరేందర్, మహేష్ తదితరులు నిరసన వ్యక్తం చేశారు.

# దుర్గం చెరువులో యువతి మృతదేహం లభ్యం

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దుర్గం చెరువులో శుక్రవారం ఉదయం ఓ గుర్తుతెలియని యువతి మృతదేహం లభ్యమైంది. ఉదయం 11 గంటల సమయంలో ఓ మహిళ దుర్గం చెరువులో దూకిందన్న సమాచారం అందడంతో పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని హైడ్రా సిబ్బంది సహాయంతో నీటిలో



గాలింపు చేపట్టగా మృతదేహాన్ని బయటకు తీశారు. మృతురాలి వయస్సు సుమారు 25 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉండవచ్చని పోలీసులు తెలిపారు. ఆమె చామనచాయ రంగుతో, నలుపు రంగు వెంట్రుకలతో ఉండి, నలుపు రంగు చుడిదార్, క్రీమ్ రంగు లెగ్గిన్ ధరించి ఉన్నట్లు గుర్తించారు. మృతురాలి వివరాలు ఇంకా తెలియరాలేదని, ఆమె గురించి ఏవైనా వివరాలు తెలిసిన వారు మాదాపూర్ పోలీస్‌స్టేషన్ సెల్ నంబర్ 8712663109 లేదా ఎస్. ఎచ్. ఓ. కృష్ణ మోహన్ మాదాపూర్ 8712663100కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.



# ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడేందుకు కృషి చేద్దాం

- సిర్పంగి స్వామి.
- సిపిఎం మండల కార్యదర్శి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మరింత ప్రతిభను కనబరిచి మంచి ఫలితాలను సాధించాలని పాఠశాలకు,తల్లితండ్రులకు మంచి పేరు సంపాదించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామిపిలుపునిచ్చారు.శుక్రవారం మండల పరిధిలోని టేకుల సోమారం గ్రామంలో రేకలలక్ష్మమ్మ-రామయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు రేకల లక్ష్మీనారాయణ సహకారంతో టేకుల సోమారం ఉన్నత పాఠశాలలో 2025-26 సంవత్సరానికి చెందిన అత్యధిక మార్కులు పొందిన పదవ తరగతి మొదటి, ద్వితీయ,విద్యార్థులకు నగదు బహుమతి 2000 ద్వితీయ బహుమతులు 1500,1500రూపాయలను అందజేసి శాలువాలతో సన్మానించారు. సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు శాఖ కార్యదర్శి చేగురి నగేష్ అధ్యక్షత వహించగా స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న అనేకమంది పేద బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు మంచి ఉత్తీర్ణతను సాధిస్తున్నారని ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాల్సిన బాధ్యత విద్యార్థులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు మరియు మొత్తం సమాజంపై ఉందన్నారు ప్రభుత్వాలు ఇబ్బడి ముబ్బడిగా ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలకు అనుమతులు ఇవ్వడంతో వారు లక్షల రూపాయలు ఫీజులు తల్లిదండ్రుల నుంచి దోపిడీ చేస్తున్నారన్నారు, మరోవైపు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు లేక పాఠశాలలు మూసివేతకు గురవుతున్నాయని ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ పాఠశాలను కాపాడేందుకు తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రతి సంవత్సరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆర్థిక సహకారాన్ని ఇస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న రేఖల లక్ష్మీనారాయణ సేవలుఅభినందనీయమని ఇదే ఆలోచనలతో ప్రతి పాఠశాలలో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను ప్రోత్సహించి ప్రభుత్వ పాఠశాలను కాపాడాలని కోరారు.సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు శాఖ కార్యదర్శి చేగురి నగేష్ అధ్యక్షత వహించగా స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న అనేకమంది పేద బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు మంచి ఉత్తీర్ణతను సాధిస్తున్నారని ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాల్సిన బాధ్యత విద్యార్థులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు మరియు మొత్తం సమాజంపై ఉందన్నారు ప్రభుత్వాలు ఇబ్బడి ముబ్బడిగా ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలకు అనుమతులు ఇవ్వడంతో వారు లక్షల రూపాయలు ఫీజులు తల్లిదండ్రుల నుంచి దోపిడీ చేస్తున్నారన్నారు, మరోవైపు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు లేక పాఠశాలలు మూసివేతకు గురవుతున్నాయని ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ పాఠశాలను కాపాడేందుకు తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దాత రేఖలలక్ష్మీనారాయణ,సిపిఎం మండల కమిటి సభ్యులు గాజుల ఆంజనేయులు,చెన్నారం మల్లేశం,సిపిఎం శాఖ కార్యదర్శి చేగురి నగేష్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వేముల నాగరాజు,సిపిఎం నాయకులు నారగోని శంకర్,చేగురి గోపాల్ విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు..!

- మహిళా సాధికారతకు కాంగ్రెస్ కృషి.
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

**కేశంపేట,( క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళను కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని,పేదల సంక్షేమం కోసమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల కేంద్రంతో పాటు అల్వాల,పాడిగడ్డ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అదేవిధంగా అల్వాల గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో మహిళా సమాఖ్య భవనం, రూ.12 లక్షల వ్యయంతో అంగన్ వాడి భవన నిర్మాణం పనులు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో దింపి రాష్ట్రాన్ని ఆగమాగం చేశారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి పాల్పడి రాష్ట్రాన్ని దోచుక తిన్నారన్నారు.ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళా సంఘాల వ్యవస్థ ప్రారంభమైనదని, దేశం రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మహిళల ద్వారా సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రంలోని మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేసిందన్నారు. మహిళ సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు కృషి చేస్తుందన్నారు.గ్రామీణ ప్రాంతాలలో అంగన్ వాడిలతో సహా ఏ భవనం కూడా అద్దెగదుల్లో ఉండకుండా సొంతగధులు నిర్మిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్లను సర్వ సుందరంగా తీర్చిదిద్ది లబ్ధిదారులకు అందజేయడమే లక్ష్యం అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో దంపతులకు నూతన వస్త్రాలు పెట్టి అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజేందర్ రెడ్డి, ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, ఎంపీఓ కిష్టయ్య, ఏఈలు నర్సింగ్ రావు, ఈశ్వర్, ఏపీఎం కవిత, ఎంఈఓ చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనుమాగల్ల రమేష్, మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్





రెడ్డి, గూడ వీరేష్, మహిళా అధ్యక్షురాలు రాణి, సర్పంచులు సురేష్ రెడ్డి, బొజ్జం సంతోష శ్రీశైలం,భాస్కర్ గౌడ్, నాగేష్, నరేందర్ రెడ్డి, సుజాత,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, నాయకులు జగదీష్ అప్ప,శ్రీధర్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి, రమణ గౌడ్, పాండు గౌడ్,రఘుపతి,గిరి యాదవ్, కోడూరు రాములు,త్రైద పర్వతాలు, కోడూరు నర్సింలు, ప్రకాష్ గౌడ్, కిరణ్, రావుల పెంటయ్య, భీమయ్య, రూప్ల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర తెలంగాణలో పేరుగాంచిన అంజనీపుత్ర ఎస్టేట్స్

- సామాజిక బాధ్యతగా సేవ కార్యక్రమాల నిర్వహణ

**మందమర్రి టౌన్ మే 29 క్రైమ్ మిర్రర్:** జిల్లాలో రియల్ ఎస్టేట్ రంగంలో వినియోగదారుల నమ్మకం, అభిమానంతో అంజనీపుత్ర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రియల్ ఎస్టేట్ రంగంలో దిగ్గజ సంస్థగా ఎదిగారు. జిల్లాలో అనేక వెంచర్లు ప్రారంభించి, రియల్ ఎస్టేట్ రంగంలో తన ప్రయాణాన్ని అప్రతిహతంగా కొనసాగిస్తున్నారు. మధ్య తరగతి, ధనిక వర్గాల సొంత ఇంటి కలను నెరవేరుస్తూ, జిల్లాలో అంజనీపుత్ర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తనకంటూ ప్రస్థానాన్ని గణనీయంగా కొనసాగిస్తుంది. ఈ క్రమంలో జిల్లాలోని మందమర్రి మండలం వెంకటాపూర్ లేమూరు గ్రామంలో అంజనీపుత్ర యాజమాన్యం అనుబంధ సంస్థ ఎవర ఎస్కేప్స్ పేరుతో నూతనంగా వెంచర్ను ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాలుగా జిల్లాలో అనేక వెంచర్లను ప్రారంభించి, విజయవంతంగా విక్రయాలు నిర్వహించిన అంజనీ పుత్ర యాజమాన్యం వెంకటాపురం లేమూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వెంచర్లో సైతం వినియోగదారుల ఆదరాభిమానాలు చొరగొంటుందని అనడం లో ఎలాంటి అతిశయోక్తి లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. వివిధ ప్రాంతాలలో వ్యాపారం కొనసాగిస్తూ, ప్రజల నమ్మకాన్ని, అభిమానాన్ని పొందిన అంజనీ పుత్ర సంస్థ తన సుదీర్ఘ ప్రయాణంలో ఈ నూతన వెంచర్ తో మరో కొత్త మైలు రాయిని సొంతం చేసుకుంటుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. గత కొన్ని సంవత్సరాలుగా నమ్మకమైన సంస్థగా జిల్లా తోపాటు ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా అంజనీపుత్ర సంస్థకు బలమైన వినియోగదారుల మద్దతు కలదు. ప్రజల విశ్వాసం, వినియోగదారుల నమ్మకం, డైరెక్టర్ల కృషి ఫలితంగా రియల్ ఎస్టేట్ రంగంలో ఉత్తర తెలంగాణలో అంజనీపుత్ర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రథమ స్థానంలో కొనసాగుతుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. అంజనీ పుత్ర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి, ఇతర డైరెక్టర్లు, సిబ్బంది సమిష్టి కృషితో ప్రజల ఆదరాభిమానాలు, వినియోగదారుల నమ్మకంతో పాటు ఎన్నో పురస్కారాలు, సత్కారాలు అందుకోవడం విశేషం.

